క్లుప్తంగా

సఖి లీడర్‌షిప్ క్యాంప్ ప్రారంభం



క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

గంభీరావుపేట: మండలంలోని నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో వాయిస్ 4 గర్ల్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సఖి లీడర్‌షిప్ క్యాంప్‌ను ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ బుధవారం ప్రారంభించారు. జిల్లాలోని వేములవాడ, చిన్న బోనాల, బద్దెనపల్లి, నర్మాల, ఇల్లంతకుంట పాఠశాలలకు చెందిన వంద మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. పది రోజులపాటు నిర్వహించే శిబిరంలో విద్యార్థులకు లీడర్‌షిప్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్‌లపై యాక్టివిటీ విధానంలో శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిర్మల, విద్యా కమిటీ చైర్మన్ అంజిరాజ్, రిపోర్టింగ్ ఆఫీసర్ వినీష, కోఆర్డినేటర్ మేడ, కౌన్సిలర్లు నిధి హెగ్డే, సౌధ, గిఫ్టా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకంలో పద్మశాలీలను చేర్చాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 26న ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాకి సంబంధించి పోస్టర్‌ను సీపీఐ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయకులు సోమ నాగరాజు, లక్ష్మణ్, రాములు, మహేశ్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి కేటీఆర్ పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: స్థానిక జెడ్పీటీసీ పూర్మాని మంజుల కొద్దిరోజులుగా వెన్నముక వ్యాధితో బాధపడుతూ కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారు. కాగా బుధవారం జెడ్పీటీసీ మంజులను మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మంత్రి కేటీఆర్‌తోపాటు మంత్రి గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కరీంనగర్ మేయర్ సునీల్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థలు, పార్టీ కార్యాలయాలు, వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పించి, యోగాసనాలు వేశారు. శారీరక మానసిక, ఆరోగ్యానికి యోగ దోహదం చేస్తుందని, నిత్య జీవితంలో యోగాను అభ్యసించడంతో ఒత్తిడి దూరం అవుతుందన్నారు. బోయినపల్లి, తంగళ్లపల్లిలో ఉపాధి కూలీలకు సైతం యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేములవాడ/సిరిసిల్లఅర్బన్/గంభీరావుపేట/బోయినపల్లి/ఇల్లంతకుంట/సిరిసిల్లకల్చరల్/ఎల్లారెడ్డిపేట/తంగళ్లపల్లి/ముస్తాబాద్/చందుర్తి/వేములవాడఅర్బన్/రుద్రంగి/కోనరావుపేట



సిరిసిల్లఅర్బన్: యోగా సాధన చేస్తున్న పోలీస్ సిబ్బంది



వేములవాడ కళాశాల మైదానంలో స్థానికులతో కలసి యోగా చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



ఎల్లారెడ్డిపేటలో యోగాసనాలు వేస్తున్న నాయకులు



గంభీరావుపేట: నాగంపేట జెడ్పీహెచ్ఎస్‌లో..



వేములవాడఅర్బన్: వేములవాడలోని శిశుమందిర్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



కోనరావుపేట: నాగారంలో యోగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు



చందుర్తి: మల్యాల పాఠశాలలో..



సిరిసిల్లకల్చరల్: యోగా సాధనలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్



ముస్తాబాద్: గూడెం పాఠశాలలో యోగా ఆసనాలు

బోనాల సంబరం



వేములవాడఅర్బన్: బోనాలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే



వేములవాడరూరల్: వట్టెంలలో..



బోయినపల్లిలో..

వేములవాడఅర్బన్/బోయినపల్లి/వేములవాడరూరల్/రుద్రంగి: వేములవాడ మండలం గుర్రవానిపల్లి, బోయినపల్లి మండలంలోని కొదురుపాక ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, వేములవాడరూరల్ మండలంలోని వట్టెంల, హన్మాజీపేట, రుద్రంగి, వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో బుధవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు బోనాలు తీశారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు తరలివెళ్లారు. అనంతరం అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. పిల్లా పాపలు చల్లగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని మొక్కుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, రవిచందర్‌రావు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, సభ్యులు పాల్గొన్నారు.

సర్వమత సమానత్వమే ప్రభుత్వ ధ్యేయం



సిరిసిల్లఅర్బన్: సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



గంభీరావుపేట: దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం నాయకులు

- ఆధ్యాత్మిక దినోత్సవంలో సిరిసిల్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్లఅర్బన్: ఆలయాలు, మసీదులు, చర్చీల అభివృద్ధికి పాటుపడుతూ సర్వమత సమానత్వమే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సర్వర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు

తంగళ్లపల్లి: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఎంపీడీవో నల్లా రాజేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొండయ్య పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, వహీద్, నవాజ్, షఫీ, జాబర్, హబీబ్, చర్చి పాస్టర్ రత్నాకర్ పాల్గొన్నారు.

వీర్నపల్లి: స్థానిక తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీడీవో నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలో సర్పంచ్ భారత, ఉప సర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, పాల్గొన్నారు.



ముగింపు ఉత్సవాలకు రాజన్న గుడి ముస్తాబు

వేములవాడ: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం బుధవారం రంగురంగుల విద్యుత్ దీపాల మధ్య దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

జయశంకర్ సార్‌కు నివాళి



సిరిసిల్లకల్చరల్: నివాళి అర్పిస్తున్న శంకరయ్య



చందుర్తిలో..



ఎల్లారెడ్డిపేటలో..

సిరిసిల్లకల్చరల్: ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో జెడ్పీటీసీ కార్యాలయం, మనమయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు శంకర్, కాసర్ల స్వామి, సభ్యులు పాల్గొన్నారు.

చందుర్తి: అమర వీరుల స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్ బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మల్లిక్, మండల కోఆప్షన్ సభ్యుడు కమలాకర్, సర్పంచ్ అంజయ్య, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్లఅర్బన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 3 వేల కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని, లేనియెడల ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు ప్రకాశ్, నవీన్‌కుమార్, రోహిత్, చింటు, వరుణ్ పాల్గొన్నారు.

పవర్ కట్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముస్తాబాద్: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా గురువారం కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మహేశ్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.

ధూపదీప నైవేద్యాలు మంజూరు

వీర్నపల్లి: మండలంలో మూడు దేవాలయాలకు నూతనంగా దూపదీప నైవేద్యాలు మంజూరు అయినట్లు జెడ్పీటీసీ గుగులోత్ కళావతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీర్నపల్లిలోని సీతారామాంజనేయ ఆలయం, జవహర్‌నాయక్ తండా, వన్‌పల్లి పరిధి కేలోత్ తండాలోని జగదాంబ దేవి ఆలయాలకు మంజూరు అయినట్లు తెలిపారు. మిగతా ఆలయాలకు కూడా మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కోనరావుపేట: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. కార్మికుల వేతనాన్ని రూ.2వేలకు పెంచుతున్నామని 2022 మార్చి 1న అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించి రూ.26వేల వేతనం అందించాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రవికాంత్‌కు వినతిపత్రం అందజేశారు.

నక్కవాగు బ్రిడ్జికి నిధులు మంజూరు



బ్రిడ్జి నిర్మాణం కానున్న ప్రదేశం (ఫైల్)

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలో హన్మాజిపేట గ్రామంలో ఉన్న నక్క వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.11.55 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రమేశ్‌బాబు బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంత ప్రజల విన్నపంపై ఎమ్మెల్యే స్పందించి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ప్రగతిశీల మహిళా సంఘం అర్ధ శతాబ్ది ఉత్సవాలు

సిరిసిల్ల: ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) అర్థ శతాబ్ది ఉత్సవాలను గురువారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం(ఎస్‌వీకే)లో నిర్వహిస్తున్నట్లు పీవోడబ్ల్యూ పూర్వ అధ్యక్షురాలు అంబిక, పూర్వ ఉపాధ్యక్షురాలు కె.సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో 1974 జూన్ 22న ఏర్పడిన ప్రగతిశీల మహిళా సంఘం 50 ఏళ్ల వేడుకలను జరుపుకుంటుందన్నారు. ఈ వేడుకల్లో ప్రొఫెసర్ రమా మేల్కోటే, ప్రొఫెసర్ కె.లక్ష్మి, రచయిత్రి జూపాక సుభద్ర, చూపు కాత్యాయిని, రచయిత్రి కత్తి పద్మ, వి.సంధ్య, అరుణోదయ విమలక్క, ఝాన్సీ, కె.రమ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. పీవోడబ్ల్యూ అర్ధ శతాబ్ది వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సంక్షిప్త వార్తలు

ఇచ్చిన హామీలు నెరవేర్చండి

ఎల్లారెడ్డిపేట: మండలానికి మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ మండల కేంద్రానికి 30 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రైతులకు పంట పరిహారం, గిద్దచెరువు ట్యాంక్‌బాండ్ నిర్మాణం లాంటి తదితర హామీలను పరిష్కరించాలని కోరా రు. హామీలపై నిలదీసే వారిపై విమర్శలు చేయడం తగదన్నారు. రానున్న ఎన్నికల్లో హామీలను నెరవేర్చకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నా రు. నాయకులు గౌస్, గిరిధర్‌రెడ్డి, రాజునాయక్, బాబు,రాంరెడ్డి, దేవయ్య, బుచ్చాగౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్లపల్లి: మండలంలోని కస్బెకట్కూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాల్‌రావు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జంగిటి అంజయ్య, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ముస్తాబాద్: మండలంలోని గన్నెవారిపల్లెలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ లక్ష్మి బుధవారం ప్రారంభించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీకోడుకు బస్సు నడపాలి

ముస్తాబాద్: మండలంలోని చీకోడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలని సిరిసిల్ల డిపో మేనేజర్‌ను మాజీ సర్పంచ్ కాంపెల్లి శ్రీనివాస్ కోరారు. చీకొడు గ్రామానికి చెందిన 75 మంది విద్యార్థులు ముస్తాబాద్, గంభీరావుపేట కళాశాలల్లో చదువుకుంటున్నారని, మరో 50మందికి పైగా కూలీలు సిరిసిల్లకు వెళ్తారన్నారు. గంభీరావుపేట కేజీ టు పీజీ కళాశాలకు 35 మంది విద్యార్థులు నామాపూర్ మెయిన్ రోడ్డు వరకు నిత్యం నడుస్తున్నారన్నారు.

ముగిసిన కొనుగోళ్లు

తంగళ్లపల్లి: సిరిసిల్ల సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు ముగిసినట్లు సింగిల్‌విండో చైర్మన్ దేవదాస్ తెలిపారు. 20 గ్రామాల పరిధిలో 2,478 రైతుల వద్ద 1,86,268 క్వింటాళ్లు కొనుగోలు చేసి రూ.36.60 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

అన్ని గ్రామాల్లో బీఎస్పీ కమిటీలు

వేములవాడరూరల్: ఈ నెల 23 నుంచి 30 వరకు వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎస్పీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పాత్తూరి మల్లేశం తెలిపారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలో పార్టీ కోకన్వీనర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల వరకు అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.